# రైతుల సంక్షేమానికి కృషి చేయాలి



ప్రభుత్వ విప్ ను కలిసిన పాక్స్ నూతన కమిటీ.
పాలకవర్గానికి వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి



పెద్దపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) నూతనంగా ఎన్నికైన చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు ఆదివారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ విజయరమణారావు... చైర్మన్ ముత్యాల నరేష్, డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సహకార సంఘం ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న అన్ని సేవలు, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు, సహకార సంఘాన్ని రైతులకు మరింత ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పాక్స్ సిఈఓ మెట్టు మధు, డైరెక్టర్లు నాంసాని సతీష్, ఎనగందుల రవీందర్, పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, మేకల మల్లేష్, కలవేన సంపత్, జూపల్లి తిరుపతి రావు, ధోనేటి స్వరూప,వేల్పుల శ్రీనివాస్, పూరేళ్ల శంకర్ గౌడ్, భగీరం శ్రీనివాస్, ఈదునూరి ప్రసన్న, మానుపాటి రవి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

# ఘనంగా 93-94 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనశీ

మూడు దశాబ్దాల తర్వాత కలిసిన వెల్జాల్ జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు
ఒకరికొకరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



ఉర్కొండ మండలంలోని జగబోయినపల్లి గేట్ సమీపంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో 1993--94 వెల్జాల్ జెడ్పీహెచ్ఎస్ (జడ్పీహెచ్ఎస్ వెల్జాల్) ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరి ఒకరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి గురువుల సేవలను స్మరించుకుంటూ, చిన్ననాటి స్నేహాలను మరింత బలోపేతం చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన వివిధ వినోదాత్మక గేమ్‌లలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పూర్వ విద్యార్థులు, గతంలో తమ బ్యాచ్‌కు చెందిన ఆపదలో ఉన్న స్నేహితులకు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సమయంలో ఒకరికొకరు అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మతో ప్రత్యేక వేడుకలు నిర్వహించి, ఆత్మీయ వాతావరణంలో సమ్మేళనాన్ని ముగించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మొత్తం 45 మంది విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, ఎం. కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, షాబుద్దీన్, అంజలి, సంధ్య, మంజుల, డి. అశోక్, కే. శ్రీధర్, ఎస్. చంద్రయ్య, కే. రాజేందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ గౌడ్, టి. మల్లేష్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్, ఎన్. లక్ష్మి, ఎం. పద్మ, చంద్రమౌళి, మణిపాల్ రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణంలో ఘనంగా శ్రీ కృష్ణ కాలచక్రం అచ్యుత చండి అతిరుద్ర మహాయజ్ఞం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తల్లోజు ఆచారి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూ పానంద స్వామీజీ వారి దివ్య మంగళా శాసన ములతో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ కాలచక్రం అచ్యుత చండి అతిరుద్ర మహాయజ్ఞం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. ప్రారంభమైన ఈ మహాయజ్ఞ మహోత్సవం ఆగస్టు 3వ తేదీ వరకు 16 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగనుంది. ఈ సందర్భంగా చతుర్వేద పూర్వక మహాగణపతి, మహాసౌర, సుదర్శన, లక్ష్మీనారాయణ సహిత శ్రీమద్భాగవత 91వ విశేష శాంతి మహాయజ్ఞం వైభవంగానిర్వహించబడుతోంది. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో తల్లోజు ఆచారి గారితో పాటు స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, హిందూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ వారి ఆశీర్వాదాలను పొందారు.

ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ, ఈ మహాయజ్ఞంలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, దేశాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామీజీ వారి ఆశీర్వచనాలు పొందాలని ఆయన కోరారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హిందూ భక్తులందరూ తప్పనిసరిగా హాజరై ఈ మహాయజ్ఞాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు,సర్పంచ్ పుల్ల గుర్రాల కృష్ణారెడ్డి,గుర్రాల రాంభూపాల్ రెడ్డి,నరసింహ, దుర్గ ప్రసాద్, మేకల రాజేందర్, రైస్ మిల్ అసోసియేషన్ నియోజక వర్గ అధ్యక్షుడు బిచ్చాని బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ నిరుపేద కుటుంబాల ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన సంపంగి శివ, ఆఫీస్ శీను, గోరేటి చిన్న చెన్నయ్య, నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్య ప్రకాష్ రావు సహకారంతో మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంటనే స్పందించి అసంపూర్తి ఇంటి నిర్మాణానికి సిమెంటును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నాగయ్య, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య వార్డ్ మెంబర్ రాజేందర్ నాగేంద్రం , తుప్పల సత్యనారాయణ పోతనపల్లి కృష్ణయ్య మెంట బీరప్ప, సాయి, పాల్గొన్నారు

## పడకల్ గ్రామంలో పెద్ద ఎత్తున వరద పాశం నిర్వహించిన గ్రామ ప్రజలు

సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బొడ్రాయి కి నీరు పోసిన ప్రజలు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)





తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో నిర్వహించిన వరద పాశం కార్యక్రమం గ్రామస్తుల విశేష భాగస్వామ్యంతో ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దచెరువు నుండి బిందెలతో నీరు తెచ్చి బొడ్రాయి కి పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గ్రామంలో సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో సాగింది. గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖ సంతోషాలు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఐకమత్యంతో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం బండ పై వరద పాశం అంబలి పోసి చిన్నారులతో త్రాగించడం జరిగింది ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ జిల్ల నాయకులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్నా జంగయ్య కు పరామర్శ



ఆర్థిక సహాయం అందజేసిన ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రాము

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మాడుగుల మండలం నల్లవారిపల్లి గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న పులకరం జంగయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు తెలుగమల్ల యాదగిరి ద్వారా విషయాన్ని తెలుసుకొన్న ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఆమనగల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము బాధితుని నివాసానికి చేరుకొని పరామర్శిశీచి అండగా ఉంటానని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, ఎల్లయ్య, మార్పాకుల వెంకటనారి, దార్ల కిష్టయ్య, కృష్ణయ్య, కుటుంబ సభ్యులు తరతరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఐమాస్టు లైట్లు



ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం రాచూర్ గ్రామంలో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా హై మాస్ట్ లైట్ ను గ్రామ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, ఎప్పుడు లేని విధంగా గ్రామానికి సీసీ రోడ్ లు, హై మాస్ట్ లైట్ లను ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు దుబ్బ లక్ష్మయ్య, కొంగల్ల యాదయ్య,పడకంటి వెంకటేష్, ఎల్లిగాస్ ఖాన్ పేట క్రిష్ణయ్య,బీరయ్య, గుత్తి వెంకటయ్య, బాల్ రాజ్, గుత్తి యాదయ్య, గుత్తి శ్రీశైలం, కొంగల్ల అల్లాజీ, కొంగల్ల జంగయ్య, వెంకటయ్య, కొటకాడి బాలస్వామి,దుబ్బ ఎల్లయ్య, కొంగల్ల బీరయ్య, దుబ్బ రాజు, దుబ్బ జంగయ్య, పెద్దయ్య,వార్డు సభ్యులు దుబ్బ రామార్జున్, గుత్తి చంద్రశేఖర్, యువకులు కొంగల్ల జగదీష్, రాస్కె శివ కుమార్, చిన్న, దుబ్బశివ, చింటూ,జశ్వంత్ తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా పోచమ్మ దేవాలయ నిర్మాణానికి చేయూత

ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కడ్తాల్ మండలం రావిచెడు గ్రామ పంచాయతీ కి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా స్లాబ్ కొరకు సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి ఆ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదయ్య, వార్డ్ సభ్యులు రాణి రమేష్, బక్క రామస్వామి, బంగారు, రవి సేరు నరసింహ తదితరులు, పాల్గొన్నారు.



